ప్రకాశం జిల్లా తేది:17.02.2024

**5వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో ప్రతిభ చాటిన హెడ్ కానిస్టేబుల్ ను అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు**

**ట్రిపుల్ జంప్ మరియు లాంగ్ జంప్ పోటీల్లో పతకాలు కైవసం**

**ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ కు ఎంపిక**

ఫిబ్రవరి 8-11 తేదీలలో హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 5వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున 50-54 ప్లస్ ఏజ్ గ్రూప్ విభాగంలో ప్రకాశం జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ ( HC-1843, S.N పాడు పీఎస్) పాల్గొని లాంగ్ జంప్ లో సిల్వర్, ట్రిపుల్ జంప్ లో కాంస్య పతకాలు సాధించి మే నెలల ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అర్హత సాధించినందుకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అతని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి మెడల్స్ తో సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఒకవైపు జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఆసక్తితో నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని ఇనుమడింపజేయడం గర్వకారణమని, అలాగే త్వరలో ఆస్ట్రేలియాలో జరగనున్న ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో కూడా సత్తా చాటి జిల్లా పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభ గల పోలీస్ సిబ్బంది క్రీడలలో పాల్గొనాలన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందని తెలియజేశారు.




SERVICE